# గూఢచారి రిపోర్ట్

- ఎం. ఊహ

సెప్టెంబర్ 11, 2001న న్యూయార్క్‌లోని వరల్డ్ ట్రేడ్ సెంటర్‌ని టెర్రరిస్టులు రెండు విమానాలను ఉపయోగించి పేల్చివేశారు.

అయితే బిన్ లాడెన్ తన ప్రధాన శత్రువుగా పేర్కొన్న ఇండియా మీద ఈ పథకాన్ని ఉపయోగించదలచాడని- తర్వాత గూఢచారి వర్గాలు కనుక్కున్నాయి. అయితే, అమెరికాలో విజయవంతం అయిన ఈ పథకం ఇండియాలో విఫలం అవడానికి కారణాలేమిటని భారతీయ గూఢచార సంస్థ విచారించి తయారుచేసిన రహస్య రిపోర్టు ఇది.

1) నాలుగు విమానాలను ఒకేసారి హైజాక్ చేయాలన్నది వాళ్ల పథకంలోని భాగం. అయితే ఇండియాలో ప్రతీ నాలుగు విమానాల్లో ఒకటి తప్పనిసరిగా 'అనివార్య కారణాల వల్ల' రద్దవుతూ ఉంటుంది కాబట్టి ఈ పథకం పూర్తి కాలేదు.

2) హైజాక్ చేయబడ్డ విమానాల్లో ఒకటి ఉదయం తొమ్మిదికి బయలుదేరేది. దాంట్లోని హైజాకర్లు ఆ విమానం బయలుదేరిన పావుగంటకి అంటే ఉదయం తొమ్మిదింపావుకి తమ సీట్లోంచి లేచి దాన్ని హైజాక్ చేయాలి. అయితే ఆ విమానం ఆ సమయానికి ఇంకా బాంబే విమానాశ్రయంలోనే వుంది. అది ఆలస్యంగా బయలుదేరింది. ఏ విమానం టైంకి బయలుదేరదని వాళ్లకి తెలీదు.

3) హైజాక్ చేయబడ్డ మిగిలిన రెంటిలో ఒకటి హైజాక్ చేయబడలేదు. కారణం అది అనుకోకుండా రంచన్‌గా సరైన టైంకి బయలుదేరడంతో ప్రయాణీకులు దాన్ని అందుకోలేకపోయారు. మొత్తం విమానం ఖాళీగా వుండిపోయింది- ఒక్క హైజాకర్లు తప్ప ప్రయాణీకుల్లో మరణించడానికి ఇంకెవ్వరూ లేకపోవడంతో భీతి చెందిన హైజాకర్ తన ప్రయత్నాన్ని విరమించుకున్నాడు.

4) ఇక నాలుగో విమానం మొత్తం ప్రయాణీకులతో, హైజాకర్లతో బయలుదేరడానికి కారణం అది ఆలస్యంగా బయలుదేరడం. అయితే హైజాకర్లు పైలట్‌ని, కో-పైలట్‌ని చంపేసి తాము విమానాన్ని నడుపుతూ దాన్ని బాంబేలోని అతి ఎత్తయిన స్కై స్క్రేపర్ వైపు పోనిస్తుండగా, అది అంత కింద నుంచి ఎగురుతుండడంతో బాంబే స్లమ్స్ కుర్రాళ్లు విసిరిన రాళ్లు కొన్ని వెళ్లి తగిలి, ఇంజన్‌లో అవి ఇరుక్కుని విమానం సముద్రంలో కూలిపోయింది.

✦✧✦

ఆ రిపోర్ట్ చదివాక ఇండియాలో అలాంటి పథకం ఎన్నటికీ విజయవంతం కాదని అంతా సంతోషించారు. అయినా ముందు జాగ్రత్తగా విమానంలో ప్రయాణించేవారు, రాడికల్ ముస్లిం ఫండమెంటలిస్ట్ హైజాకర్లతో మాట్లాడడానికి వీలుగా ఓ పుస్తకం ప్రచురించి విమాన ప్రయాణీకులందరికీ ఇవ్వాలని కేంద్ర విమానయాన శాఖ మంత్రి ప్రతిపాదించారు. ఆ పుస్తకంలోని మొదటి పేజీలోని వాక్యాలివి...

వాక్యం - అక్బర్ ఖరీకిరి హఫ్‌తిర్ లోట్‌ఫాన్

అర్థం - మీ అందమైన తుపాకి చూపించినందుకు కృతజ్ఞుణ్ణి.

వాక్యం - ఫెకర్ ద బుర్ క్రాడన్ దవత్ ఫే గుష్ దివార్

అర్థం - నా చేతులు నా తలమీద, కాళ్లు దూరంగా వుంచి నేలమీద పడుకోమని మీరు నన్ను ఆహ్వానించినందుకు నాకు ఆనందంగా వుంది.

వాక్యం - షో లే ఫికర్ టమోమ్ జీ గోఫ్ టె హే బందే

అర్థం - మీరు ఇంతదాకా మీ జీవితంలో చెప్పింది, చేసింది కరెక్టే అని నేను వప్పుకుంటున్నాను.

వాక్యం - బలిహ్లా క్వాబ్ ధీరత్

అర్థం - మీరేం చెప్తే అదే చేస్తాను.

వాక్యం - మటర్నియర్ ఘేర్ మోజా అఫ్లోహ్ ఖోర్ ఖాని

అర్థం - ఎర్ర కళ్లగంతల బట్ట ఎంతో అందంగా వుంది.

వాక్యం - ధెర్ల్ జెపాహె మనేహో కజాయ్ అమెరిఖే

అర్థం - ఈ విమానంలో ప్రయాణించే అమెరికన్ల పేర్లు, అడ్రస్‌లు తప్పక చెప్తాను.

వాక్యం - టి ఖేనూ నేహ్ ఓచ్ బై వే బెజోర్ వఖుర్ బేఖీయస్ట ఇనో బెగరమ్

అర్థం - ఎండిపోయిన బ్రెడ్ ముక్కలు ఎంతో రుచిగా వున్నాయి. థాంక్స్... వీటిని చేసే విధానం చెప్తే రాసుకుంటాను.

వాక్యం - ఖరెత్ ఖరెత్ ఖరెత్ లూస్

అర్థం - పక్కవాడ్నే, పక్కవాడ్నే, పక్కవాడ్నే చంపు.




## చిత్రభాను శకుంతాలు

తూరుపు తొలి వేకువలో వలిలో
'చిత్రభాను'డుదయించెను వెచ్చగా
తరుణ కిరణ వీణ గుణము లలిలో
కలరవములు ముఖరించెను మెత్తగ...

మంచు చలువ ఆకు మడుగు ననలో
పులుగు గొంతు తేనె పాట పాడెనో
కునుకు దారి తిరుగు మలుపు పొలుపులో
విరులు సిరుల తావి చేద తోడెనో...

మావి కొమ్మచాటున కోయిలమ్మ
కుశల ప్రశ్నలడిగిన కులాసాలు
వేద పనస తౌనల నొల్చి పెట్టెను
శాంతి పాఠ పరితశ్రీ చిలుక స్వామి...

గాలి రెక్కల మీద గౌలు జల్లి
సుమకాంత చిరునవ్వు సురటి వీచె
ఎలదేటి వలవంత ఎసలవెల్లి
పూల పెదవుల మీద ముద్దుపైచె...

జిలిబిలి వెన్నెల చైత్రము
చలిచలిగా గాలి మురువు సయ్యాటలు-తీ
వెలలో పూవుల జడి-ఈ
కలయికయే చెంతపానము కనుసేకముగా...

తోట కట్టిన రంగుల తోరణముల
ప్రకృతి నవబుతూదయ జీవకళ నొప్పె
నవ్యభావాన పద్యముల్ నాట్యమాడె
తెలిసె ఇది చైత్రమాసంపు తెరలు తెరువు

- సాంధ్యశ్రీ